ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.04.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉన్నత విద్యకు సంబంధించి తాజా **QS** ర్యాంకింగ్ లో భారతదేశపు పనితీరు ప్రోత్సాహకరంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజునుంచి రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్ లో పర్యటిస్తారు.
3. తైవాన్ లో గడచిన 24 గంటల్లో మొత్తం 80 సార్లు భూకంపాలు సంభవించాయి.
4. జైపూర్ లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో గతరాత్రి జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్ జట్టును 9 వికెట్ల తేడాతో ఓడించింది.

**PM - QS RANKINGS**

ఉన్నత విద్యకు సంబంధించి తాజా QS ర్యాంకింగ్ లో భారతదేశపు పనితీరు ప్రోత్సాహకంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... నాణ్యమైన విద్యాప్రమాణాలే భవిష్యత్తులో భారతదేశపు యువశక్తికి లాభదాయకమని అన్నారు. తమ ప్రభుత్వం పరిశోధన, అధ్యయనం, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తుందని నరేంద్రమోదీ తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ QS సీఈఓ నంజియా క్వాకరెల్లీ సమావేశమయ్యారు. భారతదేశపు ఉన్నత విద్యావిధానంతో మొదలుపెట్టి రానున్న కొన్ని వారాలలో QS – తాజా ర్యాంకుల నివేదిక వెల్లడించబోతుందని క్వాకరెల్లీ తెలియజేశారు. ఈ సంవత్సరంలో భారతదేశపు విశ్వవిద్యాలయాలు జీ-20 ప్రపంచ

దేశాలన్నింటి  కన్నా అత్యధిక స్థాయిలో తమ పనితీరును చూపించాయని ప్రపంచంలోనే త్వరితగతిన పరిశోధనా కేంద్రాల వ్యాప్తిలో భాగంగా ప్రథమ స్థానంలో ఉన్నట్లు ప్రశంసించారు.

NSD

PRESIDENT VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము  ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు   ఉత్తరాఖండ్ లో పర్యటిస్తారు. ప్రతిష్టాత్మకమైన రిషికేశ్ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలో ఆమె స్నాతకోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. రిషికేశ్ లో పరమార్థ ఆశ్రమం ప్రతినిధులను            రాష్ట్రపతి కలుసుకుని  సాయంత్రం గంగా హారతి తిలకిస్తారు. రేపు డెహ్రాడూన్ లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ స్నాతకోత్సవానికి హాజరవుతారు.

CAMPAINING:

లోక్ సభ ఎన్నికల రెండో విడత ప్రచారానికి ఇంకా రెండు రోజులే మిగిలి ఉండడంతో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులందరూ ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తమ అభ్యర్థులకు మద్దతుగా బహిరంగ సభలు ర్యాలీలు రోడ్ షోలు నిర్వహిస్తున్నారు

NSD

AMITH SHA

బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి అమిత్ షా  ఈ రోజు రాత్రికి కేరళలోని కొచ్చికి చేరుకుంటారు. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా అలప్పూజా, ఇడుక్కి నియోజక వర్గాలలో బహిరంగ సభల్లో పాల్గొంటారు.

**NSD**

J&K HOME VOTING

జమ్మూకశ్మీర్ లో సాంబా జిల్లాలోని 3 నియోజకవర్గాలైన 69-రాంగఢ్, 70-సాంబా, 71-రాంగఢ్ లలో ఉన్న వయోవృద్ధులు , వికలాంగుల కోసం జరిగిన హోమ్ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. AVSC, AVPD కేటగిరీలలో ఉన్న 514 మంది ఓటర్లకు ఇంటివద్ద నుంచి ఓటు

వేసే వసతి కల్పించేందుకు 49 బృందాలను ఏర్పాటు చేసిందని ఆకాశవాణి జమ్ము ప్రతినిధి తెలిపారు. కాగా 498 మంది ఓటర్లు ఇంటి వద్ద నుంచి ఓట్లు వేసే ప్రక్రియలో మొదటి రోజు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నూతన ఎన్నికల ప్రక్రియలో ఎక్కువ శాతం ప్రజలు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం మరింత బలపడింది. ఎన్ని సవాళ్లు ఉన్నా ఎన్నికల బృందం వాటిని అధిగమించి 25 కిలో మీటర్లు బస్సులో 7 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి సాంబా జిల్లాలోని పాదల్ గ్రామానికి చేరుకుని పురాన్ సింగ్ అనే వయోవృద్ధునికి ఇంటి వద్దనుంచి ఓటు వేసే వీలును కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి తెలియజేశారు. ఈ విధానం కల్పించినందుకు ప్రజలు ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

NSD

DGP RAVI GUPTA

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, సమన్వయంతో పనిచేయాలని డీజీపీ రవిగుప్తా పోలీసు అధికారులకు సూచించారు. ఆయన నిన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని చెన్నాపురం, పూసగుప్ప, ఉంజుపల్లి బేస్ క్యాంపులను సందర్శించారు. సరిహద్దు క్యాంపుల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిషేధిత సీపీఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని డీజీపీ చెప్పారు. మావోయిస్టులు ఎలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సారపాక చేరుకున్న డీజీపీ ఆయా జిల్లాల ఎస్పీలతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ఠ చర్యలు చేపట్టాలని , అక్రమ నగదు , మద్యం రవాణాను అడ్డుకోవాలని , పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయాలని డీజీపీ పోలీసు అధికారులకు సూచించారు.

PTC, KMM

## PADMA AWARD

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యక్తులకు పద్మ పురస్కారాలు ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి గుర్తింపుగా ఈ పురస్కారాలను ఇచ్చారు . మూడు పద్మ విభూషణ్ , ఎనిమిది పద్మభూషణ్, 55 పద్మశ్రీ పురస్కారాలను 2024 సంవత్సరానికి గాను రాష్ట్రపతి ప్రదానం చేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు -ప్రజా వ్యవహారాల రంగంలోనూ , భరతనాట్యం కళాకారిణి డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం కు కళా రంగంలోనూ బిందెశ్వర్ పాఠ క్ కు మరణానంతరం సామాజిక సేవా రంగంలోనూ , పద్మ విభూషణ్ పురస్కారాలు ప్రదానం చేశారు.

## PM - HANUMAN JAYANTI

ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రామ భక్తులందరికి - హనుమంతుని కార్యదక్షత ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సామాజిక మాధ్యమ వేదికగా ప్రధానమంత్రి తెలియజేశారు. హనుమంతుని ఆశీర్వాదాలతో భారతదేశం నూతన శక్తిని పెంపొందించుకుంటుందని నరేంద్రమోదీ ఆకాంక్షించారు.

EARTH QUAKE:

తూర్పు ఆసియా దేశం తైవాన్ లో గత 24 గంటల వ్యవధిలో మొత్తం 80 భూకంపాలు సంభవించాయి. తైవాన్ తూర్పు తీరంలో అత్యధికంగా తీవ్రతతో సంభవించిన భూకంపం 6.3 గా సంభవించాయి. ఈ ప్రభావంతో దేశ రాజధాని తైపీలో పలు భవనాలు కంపించి, దెబ్బతిన్నాయని తైవాన్ వాతావరణ విభాగం తెలిపింది. దేశం తూర్పు ప్రాంతంలోని హువాలియన్ లో ఎక్కువ భూకంప కేంద్రాలను గుర్తించినట్లు వెల్లడించింది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. కాగా, ఈనెల 3న తైవాన్ లో 7.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ విపత్తులో 14 మంది మరణించారు. ఆనాటి నుంచి తైవాన్ లో సంభవించిన

వరుస భూ ప్రకంపనలు చవిచూస్తోంది. 3న తైవాన్ లో సంభవించిన భూకంపంతో హువాలియన్ లో కొద్దిగా వంగిన ఓ హోటల్ తాజా భూకంపం ప్రభావంతో మరింతగా దెబ్బతిందని అగ్నిమాపక విభాగం తెలిపింది.

**NSD**

**KEJRIWAL:**

తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఇంటి నుంచి పంపిన ఆహారంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిం ఆయనకు పంపిన ఆహారంలో బంగాళదుంప, చామదుంప, మామిడిపండ్లు ఉండకూడదని తమ వైద్యుడు సూచించినా పట్టించుకోలేదని, వాటని ఆహారంలో చేర్చారని పేర్కొంది. మెడికల్ ప్రిస్కిప్షన్ లో లేని ఆహారాన్ని పంపితే ఎలా అనుమతించారని జైలు అధికారులను సిబిఐ, ఈడి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ప్రశ్నించారు

NSD

BRS MLC KAVITHA CASE

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగుస్తుంది. దీంతో దర్యాప్తు సంస్థల అధికారులు ఈరోజు కవితను కోర్టులో హాజరు పరుస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈడీ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణ జరగనుంది. సీబీఐ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మే 2 వ తేదీ కావేరి భవేజ ధర్మాసనం తీర్పును వెలువరించనుంది.

DESK

**PM - QS RANKINGS**

Prime Minister Narendra Modi has called India’s performance in the latest Quacquarelli Symonds (QS) world rankings on higher education encouraging. In a social media post, Mr Modi said that the emphasis on quality education in the future will deepen even further to benefit India’s Yuva Shakti. He added the government is focussing on research, learning and innovation in a big way.

Prime Minister Modi also met with Nunzio Quacquarelli, the CEO of QS. Mr Quacquarelli announced that over the next few weeks, QS will

share some results from the latest QS World University Rankings by Subject, starting with the Indian Higher Education system. He mentioned that Indian universities demonstrated the highest performance improvement among all G20 nations this year and have become one of the world's most rapidly expanding research centres.

**<><>ADARSH/1059**

**PARAS FSP-I 23.04.2024**

**PM - HANUMAN JAYANTI**

Prime Minister Narendra Modi has wished people on the occasion of Hanuman Jayanti. In a social media post, Mr Modi remembered Lord Hanuman and said that the dedication of Pavanputra will always remain an inspiration for all the devotees of Ram. He wished that with the Lord's blessings, the resolution of a developed India will get new energy

**<><>ADARSH/1026**

**PARAS FSP-I 23.04.2024**

**PARAS : SAPNA FSP-I 23.04.2024**

**KERALA- SHAH**

Senior BJP leader and Union Minister Amit Shah will arrive in Kochi, Kerala tonight. He will take part in public meetings tomorrow in Alappuzha and Idukki constituencies in support of NDA candidates.

<><><>

**RAJ MOHAN/KOCHI/MAIL/1029 HRS**

**PADMA AWARDS**

President Droupadi Murmu conferred Padma Awards on several eminent personalities during Civil Investiture Ceremony at Rashtrapati Bhavan in New Delhi yesterday. They were awarded for their exceptional and distinguished services. She presented three Padma Vibhushan, eight Padma Bhushan and 55 Padma Shri Awards for the year 2024. President Murmu conferred Padma Vibhushan on former Vice President M Venkaiah Naidu in the field of Public Affairs, Bharatnatyam dancer Dr Padma Subrahmanyam in the field of Art and Bindeshwar Pathak (Posthumously) in the field of Social Work.

The Padma Awardees will pay homage at the National War Memorial today morning. They will also visit Rashtrapati Bhawan and Pradhanmantri Sangrahalaya.